## వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుదాం..

**- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**





సంగారెడ్డి జిల్లా బ్యూరో మార్చ్ 30 (వార్త నిర్భయం)

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11, 12 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ సోమవారం పర్యటించారు. వార్డుల్లో నెలకొన్న వివిధ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, కాలనీవాసులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల నిలుస్తున్న మురుగు నీరు, అపరిశుభ్రంగా ఉన్న కాలువలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, డ్రైనేజీ, నీటి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యనారాయణ, కాలనీవాసులుసికేజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి.

## జీవో 98 అమలు చేయాలని బీఎస్పీ డిమాండ్



చిన్నంబావి,మార్చి 30, వార్త నిర్భయం.

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు జీవో 98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న లష్కర్ పోస్టుల భర్తీలో వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.ఈ సందర్భంగా బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మునిస్వామి మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ నిరాశతో మరణించిన బాధితులు కూడా ఉన్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, లష్కర్ నియామకాలలో నిర్వాసితులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 2000 మంది ఇప్పటికే జీవో 98 కింద దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. నిర్వాసితుల హక్కులను వెంటనే అమలు చేయాలని, లేదంటే బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## మోపాల్ పోలీస్ స్టేషన్లో

## అంతా మా ఇష్టం అంటున్న అధికారులు




నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం మార్చి 30 వార్త నిర్భయం :మోపాల్ మండలం పోలీస్ స్టేషన్ ఫిర్యాదుదారులు వెళ్లాలంటే భయాందోళనకు కురిచేస్తున్న రు అక్కడి అధికారులు సిబ్బందిఫిర్యాదు దారుల పట్ల బెదిరింపులు, పోలీస్ స్టేషన్ రావాలంటే భయాం దోళనకు గురవుతున్నారు. అక్కడ కొంత మంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఒకవైపు ఉన్నత అధికారులు ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని చెప్తున్న ఇక్కడ అధికారులు సిబ్బంది మాత్రం అంతా మా ఇష్టం అన్నట్టు వివరిస్తున్నారని ఆరోపణ వినిపిస్తుంది పేదవారిని బెదిరింపులకు పాల్పడుతున్న ఘటన మోపాల్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం చోటుచేసుకుంది ఎవరు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారని భావనతో ఆడిందే ఆట పాడింది పాట అన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇకనైనా మోపాల్ పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు. ఫిర్యాదుదారుల పట్ల అసభ్యంగా మాటలతో పోలీసులు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. మోపాల్ పోలీసులపై ఉన్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## పోలీసుల పంజా- ప్రజలశాంతికి భంగం

## కలిగించిన ఎనిమిది మందికి జైలు శిక్షబోధన్ పట్టణం



మార్చి 30 వార్త నిర్భయం:

బోధన్ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని బోధన్ పట్టణ ఎస్‌హెచ్‌వో వి. వెంకటనారాయణ హెచ్చరించారు. పాత బస్టాండ్ వద్ద ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ గొడవకు దిగిన ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేషతల్ప సాయి ముందు హాజరుపరచగా, వారికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. అలాగే, గోశాల ఏరియాలో మట్కా నిర్వహిస్తున్న షైక్ రసూల్‌కు రూ. 5000 జరిమానాతో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష, అదే ప్రాంతానికి చెందిన అయ్యూబ్ అనే వ్యక్తి నిర్లక్ష్యంగా వాహనం నడిపినందుకు గాను రూ. 5000 జరిమానా, వారం రోజుల జైలు శిక్ష పడినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు

# అసెంబ్లీ లో ముఖ్యమంత్రి ని మరియు హెల్త్ మినిస్టర్ ను కలిసిన ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు మైముద



హనుమకొండ ప్రతినిధి మర్చి 30

(వార్త నిర్భయం) ఆశా వర్కర్ల సమస్యలను మేనిఫెస్టోలో పొందుపరిచిన 18 వేతనం గురించి ముఖ్యమంత్రి కి మరియు హెల్త్ మినిస్టర్ కు అసెంబ్లీ లో కలిసి వివరించిన ఐ. యన్. టి. యు. సి. అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైముద. ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంలోఆశా వర్కర్లకి 18 వేళ వేతనం ఇవ్వాలని స్వయంగా నేనే మ్యానిఫెస్టో లో పొందుపరిచానుత్వరలోనే సానుకూలమైన నిర్ణయం తీసుకుంటానని ముఖ్యమంత్రి కి తెలియజేశారు. ఆరోజు గ్రామస్థాయి లో ఉన్న ఆశలను వాళ్ళ కష్టాల్ని గుర్తించి వేతన పెంపు అనేది చేయాలి అని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందికోవిడ్ టైంలో ఆశా వర్కర్లు ప్రజలకు ఎంతోసేవ చేశారని స్వయంగా సీఎం గుర్తు చేసి ఆశలను ప్రసంచిడం జరిగింది అలాగే ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ని కూడా అసెంబ్లీలో మంత్రి చాంబర్లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తో కలిసిన విషయం వారితో జరిగిన సంభాషణ విషయం కూడా మంత్రి కి తెలిపినాము అదేవిధంగా రెండు నెలల వేతన విషయము గుర్తుచేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి రెండు నెలల జీతం మూడు రోజుల్లోపు అందరికీ ఖాతాలో జమవుతాయని తెలియజేశారు. త్వరలోనే ఆశ వర్కర్ల సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా ఆశ యూనియన్ ఐ. యన్. టి. యూ. సి. అనుబంధ సంఘంముఖ్యమంత్రి కి అలాగే ఆరోగ్యశాఖమంత్రి కి ఆశ వర్కర్ల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేసారుకార్యక్రమంలో ఆశాలు పాల్గొన్నారు

# యువత మార్పు కోసం మండల అధికారుల ప్రోషహాం.





చిన్నంబావి మార్చ్ 30, వార్త నిర్భయం. చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో సోమవారం ఉదయం గ్రంథాలయ ఆవరణలో పౌరహక్కుల దినోత్సవ సందర్భంగా చిన్నంబావి యువత మార్పు కోసం మండల అధికారుల సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో కేవలం అంటరానితనం పాటించకపోవడమే కాకుండా,మీ పిల్లలకు డ్రగ్స్,మత్తు పానియాలు అలావాటు కాకుండా తల్లి తండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.అనంతరం మాట్లాడిన చిన్నంబావి ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ మీ ఊళ్ళో ఎవరైనా గంజాయి మొక్కలు పెంచుతున్నా వెంటనే వాటిని తొలగించాలని,మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు మీరే బాటలు వేయాలని పేరెంట్స్ కు హితవు పలికారు.ఎవరైనా అలాంటి తప్పుడు పనులకు పిల్లలను ప్రోత్సహించినట్లు నిరూపణ అయితే, బెయిల్ కూడా రాకుండా శిక్ష అనుభవించాల్సి వస్తుందని. అన్నారు చివరిగా కొప్పునూర్ ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవలే మన ఉమ్మడి జిల్లాలోని కుమ్మెర అనే గ్రామంంలో బతుకమ్మ ఆడుతున్న దళితులను బహిష్కరణ చేయడం అలాగే ఈమధ్య మన జిల్లలోని మరో గ్రామంలో శ్రీరామ నవమి పండగ సందర్భంగా జరిగిన కల్యాణ మహోత్సవలో బాగంగా పీటలపై కూర్చున్న దళిత జంటను పైకి లేపి బైటికి వెళ్లగొట్టడం దుర్మార్గం.మనిషిలో మార్పు రానంత వరకు ఈ సశీస్మృతి ఇలాగే కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమశీలో తహసీల్దార్ శ్రీనివాసులు,ఇంచార్జి ఎంపిడిఓ రామస్వామి, కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,పంచాయతీ సెక్రటరీ విక్రమ్ యాదవ్ అంగన్వాడీ టీచర్ పర్వతమ్మ , ఉప సర్పంచ్ శోభారాణి,ఆరఐ రాములు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోపాల్ పోలీస్ స్టేషన్‌పై ఫిర్యాదులు ఫిర్యాదుదారులతోఅసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు

నిజామాబాద్, మార్చి 30 వార్త నిర్భయం: మోపాల్ మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుదారులతో సిబ్బంది అనుచితంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది పోలీస్ సిబ్బంది ఫిర్యాదుదారులను బెదిరింపులకు గురిచేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచిస్తున్నప్పటికీ, ఇక్కడి సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.ఆదివారం మోపాల్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఒక ఘటనలో పేదవారిని బెదిరించినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన స్పందన లేదని ప్రజలు అంటున్నారు.మోపాల్ పోలీస్ స్టేషన్‌లో పరిస్థితిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేకు కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మోపాల్ పోలీసులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# సిబ్బంది లేరంటు ఎంఆర్‌ఓ వాదన నేలపై కనిపించని తనిఖీలు

**సిబ్బంది కొరతే కారణమా? లేక నిర్లక్ష్యమా?**

**రాత్రిపగలు దర్జాగా సాగుతున్న ఇసుక రవాణాడ నియంత్రణ ఎక్కడ?"**

**ఫోన్ లిఫ్ట్ చేయని అధికారులుడ ప్రజల ఫిర్యాదులకు స్పందన ఎక్కడ?"**

**సాలూరు ఎంఆర్‌ఓ వ్యాఖ్యలపై వివాదండ పై అధికారుల జోక్యం అవసరం**





సాలూరు మండలం మార్చి 30 వార్త నిర్భయం :సాలూరు మండలంలో అక్రమ ఇసుక రవాణా అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తనిఖీల కోసం సిబ్బందిని ఏర్పాటు చేశామని ఎంఆర్‌ఓ (తహసీల్దార్) పేర్కొన్నప్పటికీ, ప్రాక్టికల్‌గా అలాంటి పరిస్థితులు ఎక్కడా కనిపించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.చెక్‌పోస్టులు సహా కీలక ప్రాంతాల్లో తనిఖీ సిబ్బంది కనిపించకపోవడంతో, రాత్రి మాత్రమే కాకుండా పగలు కూడా అక్రమ ఇసుక రవాణా నిర్బంధం లేకుండా సాగుతోందని ప్రజలు చెబుతున్నారు. ఈ పరిస్థితి అధికారుల పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తోంది.ఈ విషయంపై ప్రశ్నించగా, “సిబ్బంది కొరత ఉంది. ఈ అంశాన్ని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం” అని అధికారులు సమాధానం ఇస్తున్నారని సమాచారం. అయితే, ఒకవైపు సిబ్బంది ఉన్నారని చెప్పడం, మరోవైపు కొరత ఉందని చెప్పడం పరస్పర విరుద్ధంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు.అదేవిధంగా, అక్రమ రవాణాపై సమాచారం అందించేందుకు ప్రజలు ఫోన్ ద్వారా సంప్రదించినా, అధికారులు స్పందించకపోవడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తోంది. ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.ఈ నేపథ్యంలో సాలూరు మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత అధికారుల పనితీరుపై పర్యవేక్షణ పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వాస్తవ పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.